జీవంజి దీప్తికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

పర్వతగిరి, ఫిబ్రవరి 20: మండలంలోని కల్లెడకు చెందిన అథ్లెటిక్ క్రీడాకారిణి జీవాంజి దీప్తి చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో జరిగిన ఈవెంట్‌లో 400 మీటర్ల పరుగును 57.8 సెకండ్లలో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా దీప్తికి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు.

గంజాయి పట్టివేత

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: పోలీసులు గురువారం పెట్రోలింగ్ చేస్తుండగా గిర్మాజీపేటకు చెందిన రితిక్ బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు అతడిని తనిఖీ చేయగా, గంజాయి తాగి ఉన్నాడు. అతడి వద్ద 120 గ్రాములు గంజాయి లభించడంతో ఇంతెజార్‌గంజ్ పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు అవగాహన

ఖిలావరంగల్, ఫిబ్రవరి 20: శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై అపోహలు, భయాలు పోగొట్టేందుకు గురువారం సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరేంద్రస్వామి, ఉపాధ్యాయులు తిరుపతి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, దేవరాజు, అంజయ్య, నరేందర్ పాల్గొన్నారు.

కోర్టుకు హాజరు కాని ఒకరికి 14 రోజుల రిమాండ్

గీసుగొండ, ఫిబ్రవరి 20: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట ప్రగతి ఇండస్ట్రియల్ ఏరియాలోని కావేరి కాటన్ జిన్నింగ్ మిల్లు యాజమాని కోమటి మల్లికార్జున్‌కు వరంగల్ కోర్టు 14 రిమాండ్ విధించినట్లు సీఐ మహేందర్ తెలిపారు. 2015లో మిల్లులో పని చేస్తున్న మాచర్ల ప్రకాశం చేతివేళ్లు మిషన్‌లో పడిపోయాయి. ఈ మేరకు యజమాని అయిన మల్లికార్జున్‌పై కేసు నమోదైంది. అతడిని కోర్టు పలుమార్లు హాజరు కావాలని నోటీసులు ఇచ్చింది. అతడు బేఖాతర్ చేస్తుండడంతో 14 రోజుల రిమాండ్ విధించింది.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

గీసుగొండ, ఫిబ్రవరి 20: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. సీఐ మహేందర్ కథనం ప్రకారం.. పైడిపల్లిలోని ఆర్ఎన్‌నగర్‌కు చెందిన ఆంగోత్ నవీన్(16) కోనాయిమాకులలో పని చేస్తున్నాడు. చదువుకోవాలని తండ్రి మోహన్ సూచించాడు. ఇష్టం లేని నవీన్ గత నెల 28న క్రిమిసంహారక మందు తాగాడు. అతడిని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మోహన్ ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రూ. 2 లక్షల విలువైన నూకలు పట్టివేత

నెక్కొండ, ఫిబ్రవరి 20: నెక్కొండ నుంచి తొర్రూరుకు తరలిస్తున్న రూ. 2.1 లక్షల విలువైన నూకలను పట్టుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. వాహనంలో 280 బస్తాల్లో గురువారం నూకలను తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నట్లు చెప్పారు. తొర్రూరుకు చెందిన డ్రైవర్ జాటోత్ సంతోష్ నూకలను నెక్కొండకు చెందిన గందె సృజన్ వద్ద కొనుగోలు చేసి తరలిస్తుండగా పట్టుకున్నామని, డీటీ సివిల్ సప్లయ్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు తరలించామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★45 చ.గ.ల G+2 ఫర్నిషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.

NTW-6554

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

'మత్తు' నియంత్రణపై దృష్టి సారించాలి

- విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- కలెక్టర్ సత్య శారద
- గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలి
- డీసీపీ రవీందర్

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 20: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సత్యశారద ఆదేశించారు. కలెక్టర్‌లో గురువారం అదనపు కలెక్టర్ సీ సంధ్యారాణి, డీసీపీ రవీందర్‌తో కలిసి ఆమె మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అవగాహన కల్పించడం వల్ల యువతలో మార్పు వస్తుందన్నారు. అనంతరం మత్తు పదార్థాల నియంత్రణకు విద్యా సంస్థల్లో చేపడుతున్న చర్యలు, ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను పోలీసులు, ఎక్సైజ్ టీఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెలా నార్కోటిక్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతూ మాదక ద్రవ్యాలు ఏరూపంలో ఉన్నా వదిలి పెట్టడం లేదన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్షలో డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ఆర్‌వో సందీప్, నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అరవింద్‌కుమార్ పాల్గొన్నారు.

17 నాటికి మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

యాసంగి సీజన్ 2023-24 సీఎంఆర్ మిల్లింగ్ ప్రకియను వచ్చే నెల 17 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సాయంగి 2024-25 ధాన్యం సేకరణ, గతేడాది సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియపై పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో ఆమె సమీక్షించారు. యాసంగిలో 2.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందన్నారు. సేకరించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2023-24 వానకాలం సీఎంఆర్ 100 శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఏవో అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డీసీవో నీరజ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో పతకాలు సాధించాలి

క్రీడాకారులు జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరిగిన బ్లైండ్ అండ్ పారా జూడో చాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన 9 మంది క్రీడాకారులు పాల్గొని బంగారు పతకాలు సాధించి, జాతీయస్థాయికి ఎంపికయ్యారు. గురువారం వారు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలువగా ఆమె అభినందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు ఎం జశాంత్, జీ రామ్‌చరణ్, వీ జీవన్, ఎం హరిహరన్, కే శ్రీకాంత్, పీ నాగరాజు, జీ సతీశ్, జీ వినోద్, గౌతమ్, జిల్లా యువజన, క్రీడా అధికారి సత్యవాణి పాల్గొన్నారు.

ఎంఈవోను విధుల్లోకి తీసుకోవాలి

నల్లబెల్లి ఇన్‌చార్జి ఎంఈవో అంబి వసంతపై సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దళితరత్న, ఎమ్మెస్పీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్, జైసింగ్ రాథోడ్, కొమ్ము బాబు, కరుణాకర్ ఉన్నారు.

లేబర్ అధికారిపై నిజనిర్ధారణ కమిటీ

నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారిపై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో విచారణ కోసం నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కార్మిక సంఘాల ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి అసిస్టెంట్ లేబర్ అధికారిపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ కమిటీని వేశారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘానికి చెందిన సభ్యులు నర్సంపేట అసిస్టెంట్ లేబర్ అధికారిపై ఫిర్యాదు చేశారన్నారు. నిజాలను నిగ్గు తేల్చేందుకు కమిటీని నియమించామని చెప్పారు.

అధికారులు వేధిస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు

కాశీబుగ్గ: గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో విలీనమైన 3వ డివిజన్ ఆరెపల్లిలోని ఆలయ స్థలం కబ్జాకు గురైనట్లు ఫిర్యాదు చేసినందుకు తమను కార్పొరేషన్ అధికారులు వేధిస్తున్నారని కురుమ కులస్తులు ఆరోపించారు. ఈ మేరకు కలెక్టర్ సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆరెపల్లి ప్రధాన రోడ్డులోని బీరన్న ఆలయానికి సంబంధించిన సర్వే నంబర్ 485లో కొంతస్థలాన్ని కొమ్ము సురేందర్, మహేందర్ ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. కురుమ సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేషన్ అధికారులతోపాటు కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కక్షసాధింపుతో తమ ఇండ్లకు అనుమతి లేదని కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎస్ఆర్ఆర్‌తోటలో ఆందోళన చేస్తున్న ప్రజలు

మా కాలనీకి రోడ్డెందుకు వేయరు?

ఎస్ఆర్ఆర్‌తోటలో కాలనీవాసుల ఆందోళన

కరీమాబాద్, ఫిబ్రవరి 20: తమ కాలనీకి రోడ్డు ఎందుకు వేయడం లేదని 33వ డివిజన్ కాలనీవాసులు గురువారం ఎస్ఆర్ఆర్‌తోటలో ఆందోళన చేశారు. ఎస్ఆర్ఆర్‌తోటలో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో పక్క కాలనీ మహిళలు రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ కాలనీలో రోడ్డు వేయడం లేదని మండిపడ్డారు. దీంతో 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ భర్త పల్లం రవి ఘటనా స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడారు. మీ కాలనీ 33వ డివిజన్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. ఫోన్ చేస్తే తమ డివిజన్ కార్పొరేటర్ ఎత్తడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి త్వరలోనే రోడ్డు వేయిస్తామని ఆయన హామీ ఇచ్చాడు.

విధులకు ఉపాధ్యాయుడి డుమ్మా..

పూర్తి వేతనం పొందుతున్నా పట్టించుకోని అధికారులు

ఖానాపురం, ఫిబ్రవరి 20: మండలంలోని అశోక్‌నగర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఓ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తరచూ డుమ్మా కొడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. సదరు ఉపాధ్యాయుడిపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. గత నెలలో ఒకరు, ఇటీవల మరో అధికారి పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో సదరు ఉపాధ్యాయుడు విధుల్లో లేరు. తరచూ విధులకు ఎగనామం పెడుతున్నా నెలనెలా పూర్తి వేతనం పొందుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఈ నెల 17 నుంచి 3 రోజులపాటు సెలవుపై వెళ్లిన ఉపాధ్యాయుడు గురువారం సైతం విధులకు హాజరు కాలేదు. ఎంఈవో పాఠశాలను తనిఖీ చేశారు. కాగా, తనిఖీలు జరిగితే సెలవు పత్రం చూపించడం.. లేకపోతే విధులకు హాజరైన రోజు అన్ని సంతకాలు చేయడం ప్రభుత్వ పాఠశాలల్లో ఆనవాయితీగా మారిందని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని కోరుతున్నారు.

రచనకు ఆర్థిక సాయం అందజేస్తున్న రంగారెడ్డి

'రచన'కు దాతల అండదండలు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

రాయపర్తి, ఫిబ్రవరి 20: తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన చిన్నారి బబ్బూరి రచనకు పలువురు దాతలు అండగా నిలిచారు. మండలకేంద్రం పరిధిలోని కేసీఆర్ కాలనీ (డబుల్ బెడ్‌రూం సముదాయం)కి చెందిన బబ్బూరి రేణుక బుధవారం మృతి చెందింది. మూడేండ్ల క్రితమే ఆమె భర్త రాజు మృతి చెందాడు. వారి ఏకైక కుమార్తె రచన అనాథగా మారిన వైనాన్ని 'అయ్యో పాపం రచన' శీర్షికతో 'నమస్తే తెలంగాణ'లో గురువారం కథనం ప్రచురితమైంది. స్పందించిన దాతలు రచనను ఆదుకునేందుకు గురువారం ముందుకొచ్చారు. మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని సంస్థ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డితో అందజేశారు. అలాగే, మండలకేంద్రానికి చెందిన సుధీర్‌రెడ్డి ముందుకొచ్చి తాను బాలికను దత్తత తీసుకొని చదివిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, దాతలు యూపీఐ ద్వారా సుమారు రూ. 30 వేలు విరాళాలు అందజేసినట్లు మాజీ సర్పంచ్ గారె నర్సయ్య తెలిపారు.

తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 20: జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని విలేకరులు కోరారు. నర్సంపేట పట్టణంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండెం రామానంద్ అక్రమాలను వెలుగులోకి తెచ్చిన విలేకరిపై తన అనుచరులతో కలిసి దాడి చేశాడని, అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో గురువారం తహసీల్దార్ ముప్పు కృష్ణకు జర్నలిస్టుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం దాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మిట్టగడుపుల సాంబయ్య, రాజు, పెసరు శ్రీను, సట్ల రమేశ్, రాజేందర్, రాజ్‌కుమార్, కొమ్ము రాజు, రొట్టె సురేశ్, నాగరాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంపత్

100 శాతం పన్నులు వసూలు చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 20: పట్టణంలోని 24 వార్డుల్లో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది 100 శాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపాలిటీ మేనేజర్ టీ సంపత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.నాగరాజు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఈసంపెల్లి జోనా ఆదేశాల మేరకు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా, వాటర్ పైపులైన్, చేతిపంపులు, మంచినీటి బావులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నల్లాల ద్వారా రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ కందుల రాజేశ్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మూడెత్తులతండాలో పశువైద్య శిబిరం

పర్వతగిరి, ఫిబ్రవరి 20: మండలంలోని మూడెత్తులతండాలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పర్వతగిరి పశువైద్యాధికారి కే రాజు పాడి రైతులను సూచనలు చేశారు. ఈ సందర్భంగా 76 పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ, గర్భకోశ వ్యాధుల నివారణ, కృత్రిమ గర్భధారణ, చూడి పరీక్షలు చేసి మందులు అందించారు.

మేడారంలో వృద్ధుడి అదృశ్యం

ఖానాపురం, ఫిబ్రవరి 20: వృద్ధుడు అదృశ్యమైనట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. మండలకేంద్రానికి చెందిన వృద్ధుడు జబ్బ సారంగం ఈ నెల 13న కుటుంబ సభ్యులతో కలిసి మేడారం వెళ్లాడు. ఈ క్రమంలో జాతరలో అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న డీఏవో అనురాధ

కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 20: ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఏవో అనురాధ హెచ్చరించారు. మండలంలో గురువారం ఆమె ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈపీవోస్ మిషన్, స్టాక్ బోర్డులు, రికార్డులను పరిశీలించారు. ప్రతి డీలర్ వస్తువు కొన్న రైతులందరికీ బిల్లులు విధిగా ఇవ్వాలన్నారు. కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరకు విక్రయించిన డీలర్లను ఉపేక్షించబోమని హెచ్చరించారు. పంటకు తెగులు సోకితే రైతులు ఏఈవోల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధించొచ్చన్నారు. కార్యక్రమంలో ఏవో బన్న రజిత, ఏఈవోలు శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సమస్యలు రాకుండా చూడాలి

వర్ధన్నపేట, ఫిబ్రవరి 20: వేసవిలో రైతులు, ప్రజలు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ సీఈ బీకమ్‌సింగ్ సూచించారు. మండలకేంద్రంలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌ను గురువారం ఆయన స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా అన్ని సబ్‌స్టేషన్లను సందర్శించి, అధికారులకు సూచనలు చేస్తున్నట్లు చెప్పారు. సబ్‌స్టేషన్లలో ఏమైనా లోపాలు ఉంటే వేసవి ప్రారంభానికి ముందే సరి చేయాలన్నారు. ఆయన వెంట సివిల్ ఈఈ వెంకట్రాం, కన్‌స్ట్రక్షన్ డీఈ హరీ, ఏడీఈ రవి, వర్ధన్నపేట ఏడీఈ నట్రాజ్, ఏఈ తరున్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేత్రాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

నర్సంపేట, ఫిబ్రవరి 20: విద్యార్థులు నేత్రాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కంటి విభాగం హెచ్‌వోడీ డాక్టర్ గిరిధర్‌రెడ్డి సూచించారు. గురువారం దవాఖానలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఏడాది కాలంగా నర్సంపేట డివిజన్‌లోని 6 మండలాల్లో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో రెండు బృందాలు వైద్య పరీక్షలు చేసి 300 మంది విద్యార్థులకు కండ్లద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారన్నారు. వీరందరికీ మరోసారి వైద్య పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, డాక్టర్ శివశ్రీ, వైద్యులు రవీందర్, స్వర్ణలత, భవిత, అన్నపూర్ణ, ఫార్మసిస్టు స్మిత, దివ్య పాల్గొన్నారు.

కారును ఆపి వ్యక్తిపై దాడి

కరీమాబాద్, ఫిబ్రవరి 20: కారును రోడ్డుపై ఆపి అందులో ఉన్న వ్యక్తిపై కొందరు ఇనుపరాడ్లతో దాడి చేసిన ఘటన గురువారం రాత్రి భట్టుపల్లి రోడ్డులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. భట్టుపల్లి నుంచి ఉర్సు గుట్ట వైపు వస్తున్న ఓ కారును ముగ్గురు వ్యక్తులు అడ్డుకున్నారు. కారులో నుంచి వ్యక్తి బయటకు రావడంతో ముగ్గురు అతడిపై దాడి చేశారు. తలకు తీవ్ర గాయం కావడంతో పడిపోయాడు. స్థానికులు 108 ద్వారా ఎంజీఎం అతడిని దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జాతీయ రహదారిపై గుంత పూడ్చివేత

వర్ధన్నపేట, ఫిబ్రవరి 20: వరంగల్-ఖమ్మం జాతీయ ప్రధాన రహదారిలోని కట్రాల సమీపంలో గుంత ప్రమాదకరంగా మారింది. గుర్తించిన ఎస్సై రాజు జవాన్లతో కలిసి గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో గురువారం గుంతను పూడ్చివేయించారు. పోలీసులకు వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

'హామీలు అమలు చేసే వరకూ పోరాటం'

ఖిలావరంగల్, ఫిబ్రవరి 20: కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకూ పోరాటం చేస్తామని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు బండి కోటేశ్వరరావు హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన బహిరంగ సభ, ర్యాలీలో పాల్గొనేందుకు పడమరకోట నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు రాచర్ల బాలరాజు, హరిబాబు, ఇనుముల కృష్ణ, మర్రి మహేశ్, మైదం సంజీవ, సుద్దాల వీరయ్య, ప్రభాకర్ రాజు ఉన్నారు.

లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

అధికారులకు సూచనలు చేస్తున్న రవీందర్‌రావు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 20: ప్రతి సహకార బ్యాంకు నిర్ణయించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సూచించారు. వర్ధన్నపేట డీసీసీ బ్యాంకులో ఐనవోలు, రాయపర్తి, నందనం, వర్ధన్నపేట సహకార సంఘాలు, ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీ బ్యాంకుల మేనేజర్లు, నోడల్ అధికారులు, సొసైటీ కార్యదర్శులు, సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు అధికారులకు సూచనలు చేశారు. పంట రుణమాఫీ అయిన రైతులకు వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని రైతులను గుర్తించి వారి ఖాతాలకు సంబంధించిన లోపాలను సరిచేసి మాఫీ వర్తించేలా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా బ్యాంకులకు సంబంధించిన రుణాలను అనుకున్న లక్ష్యం మేరకు రికవరీ చేయాలన్నారు. సమావేశంలో నోడల్ అధికారి ఏజీఎం గొట్టం స్రవంతి, బ్రాంచీల మేనేజర్లు సమత, శ్రవణ్, భద్రూనాయక్, ప్యాక్స్ చైర్మన్లు రాజేశ్‌ఖన్నా, రామచంద్రారెడ్డి, సొసైటీల సీఈవోలు యాదగిరి, సంపత్, సోమయ్య, బ్యాంకు అధికారులు సురేశ్, సమ్మయ్య, ఉమేశ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడమే ధ్యేయం

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌జీవో కోఆర్డినేటర్ శిరీష

నల్లబెల్లి, ఫిబ్రవరి 20: బాల్య వివాహాలను అరికట్టడమే షేర్ ఎన్‌జీవో ధ్యేయమని కోఆర్డినేటర్ తోట శిరీష అన్నారు. జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్, షేర్ ఎన్‌జీవోలు సంయుక్తంగా బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన అంశంపై మండలకేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా శిరీష మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల కార్మిక వ్యవస్థ, బాలికలపై లైంగిక వేధింపులు, బాలికల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలబాలికలకు ఇబ్బందులు ఎదురైతే టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 100 కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, ఎస్సై వడిచర్ల గోవర్ధన్, ఐసీపీఎస్ సుమన్, ఎన్‌జీవో ప్రతినిధులు ప్రశాంతి, గాయిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభం

నల్లబెల్లి మండలం రుద్రగూడెం ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 20: జాతీయ ఆరోగ్య పథకం ద్వారా 30 ఏళ్ల వయస్సు దాటిన వారికి చేపట్టిన స్క్రీనింగ్